నేడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డిసంస్మరణసభ ఆదివారం ఉదయం 10 గంటలకు నెల్లూరులోని రామకోటయ్య భవన్(సిపిఐ జిల్లా కార్యాలయం) నందు జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయిఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం పది గంటలకు జరిగే ఈ సంస్మరణ సభలో రాష్ట్ర మంత్రిఆనం రామనారాయణ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, వైసిపి నాయకులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డిచంద్రశేఖర్ రెడ్డి, జనసేన నాయకులు టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవకుమార్ రెడ్డిలతోపాటు పలువురు ప్రజా సంఘాల, కార్మిక,యువజన, విద్యార్థి, మహిళ అంనాయకులు కార్యకర్తలు పాల్గొంటారు కావున ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు విచ్చేసి సుధాకర్ రెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగేల సాయి కోరారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 14 సెప్టెంబరు, 2025 4 పేజీలు

కరెంట్ ఆఫీస్ సెంటర్‌లో విద్యార్థిని దారుణ హత్య

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బి- ఫార్మసీ ఫైనల్ ఇయర్ పూర్తయిన మైథిలి ప్రియను మాట్లాడాలని రూముకి పిలిచి కత్తితో పొడిచి చంపిన నిఖిల్ ఆపై పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. పోలీసులు మృతదేహాన్ని నెల్లూరు మార్చురీకి తరలించారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలని మృతురాలి బంధువులు డిమాండ్ చేస్తున్నారు. కత్తి పోట్లుగాల్లో కలిసి పోతున్న ప్రాణాలు మానవ మృగాలుగా మారుతున్న యువత కత్తి కల్చర్ పోయేది ఎప్పుడు ప్రజల ప్రాణాలకు ముప్పు తప్పేది ఎప్పుడు రాజకీయ నీడలో రౌడీ షీటర్లు అండతో కత్తులు పట్టిన వందలమంది మానవ మృగాలు, వీరితో ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజల ప్రాణాలకు పెనుముప్పులిరెండు రోజుల క్రితం గూడూరులో ఓ యువకుడిని అత్యంత దారుణంగా కత్తులతో నరికి చంపిన ఘటన మరొక ముందే నెల్లూరు నగరంలో ఓ యువతిని నమ్మించి అత్యంత కిరాతకంగా పొడిచి చంపిన ఘటన నెల్లూరు జిల్లా ప్రజల్లో తీవ్ర భయాందోళన రేకెత్తిస్తుందిపోలీసు లాఠీలకు కౌన్సిలింగ్కు మానవ మృగాలు భయపడే పరిస్థితి పోయింది ఇక తూటాలకు పని చెప్పండే పరిస్థితి అదుపులోకి వచ్చేలా లేదుఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రజాస్వామ్యం శాంతి భద్రతలు పూర్తిస్థాయిలో గతి తప్పిన వేళ ఎంత ప్రయత్నించినా పోలీసులు లా అండ్ ఆర్డర్ ను అదుపులోకి తీసుకురావాలని ఎంత ప్రయత్నిస్తున్న కొన్ని సంవత్సరాలుగా వెళ్ళూనుకు పోయిన నేర సామ్రాజ్యాని నిరోధంచలేకపోతున్నారు.

నూతన జిల్లా కలెక్టర్‌గా

బాధ్యతలు స్వీకరించిన హిమాన్షుశుక్లా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నెల్లూరు జిల్లాప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత : నూతన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని నూతన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్లో జిల్లా కలెక్టరుగా . అనంతరం తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం కోసం తమ ప్రాణాల్ని అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పేరుమీద ఏర్పడిన నెల్లూరు జిల్లాకు కలెక్టర్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో జిల్లా కలెక్టర్లుగాఎంతోమంది గొప్పగా పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడ్డారని వారి స్ఫూర్తితో పనిచేసి అభివృద్ధిని కొనసాగిస్తా మన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఇతరుల సమన్వయంతో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా గణనీయమైన పాత్ర పోషించాలని, ప్రభుత్వంచేసేమంచి పనులను అందరికీ తెలియజేయాలన్నారు. 2013 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన హిమాన్షు శుక్లా ,విశాఖపట్నం అసిస్టెంట్ కలెక్టర్‌గా శిక్షణ పూర్తి చేసుకుని మొదటి పోస్టింగ్ తిరుపతి సబ్ కలెక్టర్‌గా పనిచేశానని, అనంతరం టూరిజం డైరెక్టర్ గా, హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్‌గా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ గా పనిచేశానన్నారు. అనంతరం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా పనిచేస్తూ నెల్లూరు జిల్లాకు నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టానని వివరించారు.

హైకోర్టు ఉత్తర్వులు మేరకు

సమావేశం నిర్వహించుకోవాలి:డిఎస్పీ

విశాలాంధ్ర -కందుకూరు : హైకోర్టు కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు మేరకు కరేడు గ్రామ సెంటర్ వద్ద కరేడు గ్రామ ప్రజలతో 100 మందికి మించకుండా ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సమావేశం నిర్వహించుకోవాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చి ఉనని కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం తెలి పారు. ఆయన ఈరోజు తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సమావేశానికి బయట గ్రామస్తులకు ఎవరికీ కూడా అనుమతి లేదు. ప్రతి ఒక్కరూ హైకోర్టు ఉత్తర్వులు గౌరవించి సమావేశం నిర్వహించుకోవాలన్నారు. అలా కాకుండా హైకోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు

నెల్లూరు జిల్లా నూతన ఎస్పీగా అజిత వేజెండ్ల నియమితు లయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

హోరాహోరీగా

పిఆర్ ఉద్యోగుల ఆటల పోటీలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నిర్వహించే ఇంజినీర్స్ డే వేడుకల్లో భాగంగా నెల్లూరు నగరంలో ఏసి స్టేడియంలో పంచాయతీరాజ్ ఇంజనీర్లకు సంబంధించి శనివారం ఆటలు పోటీలు ప్రారంభమయ్యాయి. పంచాయతీరాజ్ ఎస్ఈ కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ పోటీలను ప్రారంభించారు. క్రికెట్, షటిల్ బ్యాడ్మిం టన్, వాలీబాల్, క్యారమ్స్, చెస్, రింగ్ బాల్, పరుగు పందాలను ఉద్యోగులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులకు మానసిక ఉల్లాసం కోసం ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. జేఏసీ చైర్మన్ బాబురావు, నిర్వహణ కమిటీ కార్యదర్శి షేక్ ఖాద ర్ బాషా ను ప్రసంసించారు. వివిధ ఆటల పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సత్యనారాయణ రెడ్డి, సుబ్బరాజు, చంద్రారెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డుపడకుండా సహకరించండి

- డియర్ ఛానల్ వద్ద ఆక్రమించిన మూడు ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించండి
- దగదర్తి - బుచ్చి రోడ్డుకు అవసరమైన స్థలాన్ని రోడ్డుకు కేటాయించండి
- కమిషన్ లేనిదే మాలేపాటి సోదరులు పనిచేయరు
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలో జరుగుతున్న అభివృద్ధికి అడ్డుపడకుండా సహకరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి మాలేపాటి సోదరులకు పిలుపునిచ్చారు. శనివారం మనుబోలుపాడు లోని వారి నివాసంలో జరిగిన విలేఖరుల సమావేశంలో రవికుమార్ చౌదరి మాట్లాడుతూ గత వారం రోజులుగా డీఆర్ ఛానల్ పనులపై మాలేపాటి సోదరులు చేస్తున్న ఆరోపణలపై స్పష్టతనిచ్చారు. 2018లో డీఆర్ ఛానల్ టెండర్ పిలవబడగా, సుబ్బనాయుడు ఆ టెండర్‌లో పాల్గొన్నారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చాక రివర్స్ టెండరింగ్‌లో 4.16 శాతం తక్కువ బిడ్ వేసి కేఎంఆర్ మధు రెడ్డి పనిని తీసుకున్నారన్నారు. ఆ కాలంలో బిల్లులు రాకపోవడంతో ఉద్దేశ్యపూర్వకంగా పనులు నిలిపివేశారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కాంట్రాక్టర్‌ను పిలిపించి బిల్లులు చెల్లించే చర్యలు చేపట్టగా, అవసరమైతే నిధులతోనైనా పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే ముందుకు వచ్చారని

కల్పనా రెడ్డికి శ్రీధర్ రెడ్డి శుభాకాంక్షలు

విశాలాంధ్ర- ముత్తుకూరు : స్వచ్ఛ ఆంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ గా ఎంపికైన సన్నారెడ్డి కల్పనారెడ్డిని పోలంరాజు గుంటకు చెందిన పాపా రెడ్డి (శ్రీధర్ రెడ్డి, నారికేల్లపల్లి కి చెందిన చందు లు కల్పనా రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సన్నారెడ్డి కల్పనా రెడ్డి ముత్తుకూరు మండలానికి చెందిన దమ్మాయిపాలెంకు చెందిన టిడిపి నాయకురాలని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో పార్టీ సర్వేపల్లి అభ్యర్థి అయిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలుపునకు ఆమె తనవంతు కృషి చేయడం జరిగిందన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలు ఆమె పార్టీకి చేసిన సేవలను గుర్తించి స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర డైరెక్టర్ గా ఆమెకు పదవి ఇచ్చినందుకు తమకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు.

శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని వలేటివారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీరాంనగర్ (వడ్డెపాలెం)లో శనివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు.ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివార్ల కళ్యాణ వేడుకను భక్తిశ్రద్ధలతో తిలకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను అని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతీ సంప్రదా యాలను కాపాడటమే కాకుండా, ప్రజలలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, ఆంజనేయులు కాకుమాని హర్ష, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, శివ, సురేష్, మాధవరావు మధు సుబ్బారావు, కందుల వెంకటేశ్వర్లు, బందారు కొండయ్య, చల్లా లక్ష్మయ్య, కందుల రవీంద్ర, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఇర్ల మాల్యాద్రి ప్రసాదు రాంబాబు వెంకటరావు మరియు ఇతర ముఖ్య నాయకులు, మహిళలు పాల్గొన్నారు..

న్యాయవాద వృత్తికి వన్నెతెచ్చిన పిపి రావు

లోక్ అదాలత్ సభ్యులు మాలకొండరెడ్డి

విశాలాంధ్ర–కావలి: సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది రాజ్యాంగ నిపుణులు పద్మభూషణ్ పిపి రావు న్యాయవాద వృత్తికి వన్నెతెచ్చినారని కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. పావని పరమేశ్వరరావు 8 వర్ధంతి సంద ర్భంగా మాలకొండ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా మొగిలిచర్ల గ్రామంలో జన్మించి నెల్లూరు వి ఆర్సి కాలేజీలో ఉన్నత విద్యను అభ్యసించి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్రం చదివి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదిగా అనేక చరిత్రాత్మకమైన కేసులు వాదించి న్యాయవాద వృత్తికి వన్నెతెచ్చినారు అలాగే భారత ప్రభుత్వం గతంలో పద్మభూషణ్ అవార్డును అలాగే జాతీయస్థాయి లో లోక్పాల్ మెంబరుగా ఆయనను నియమించి నారని తెలిపినారు. వారు న్యాయ వ్యవస్థకు మంచి పేరు తెచ్చి న్యాయవాదులకు ఆదర్శప్రాయంగా నిలిచి రాజ్యాంగ నిపుణులుగా దేశంలో న్యాయ శాస్త్రంపై అనేక పుస్తకాలు రచించారు. గ్రామీణ జీవితం నుంచి న్యాయవాద వృత్తిలో అంచలంచెలుగా ఎదిగారు. వారిని యువ న్యాయవాదులు ఆదర్శంగా తీసుకుని న్యాయవాద వృత్తికి వన్నె తేవాలని కోరినారు ఆయన జాతీయస్థాయిలో తెలుగువారికి గౌరవం తెచ్చిన వారిని తెలిపినారు జీవితాన్ని మేధస్సుని విద్యార్థులు యువత అవగాహన చేసుకుని న్యాయ శాస్త్రాన్ని అభ్యసించి న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించి న్యాయవ్యవస్థకు వన్నె తేవాలని కోరారు.

జైలు జీవితం గడిపినా తీరు మారని కాకాణి : పీఏసీఎస్ ఛైర్మెన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జైలు జీవితం గడిపినా కాకాణి తీరులో మార్పు రాలేదని, ఆయన ఒంటికి పట్టింది బలుపు కాదు కొవ్వు అని పొదలకూరు పీఏసీఎస్ ఛైర్మన్ తలచీరు మస్తాన్ బాబు ఎద్దేవా చేశారు.పొదలకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అజ్ఞాతవాసం, అరణ్యవాసం ముగించుకొని జన జీవన స్రవంతిలోకి వచ్చినా కాకాణి నడవడికలో మార్పు రాలేదన్నారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడడం, హేళనగా మాట్లాడడం కాకాణికి అలవాటైపోయిందన్నారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడడం మంచి పద్ధతి కాదని అలా మాట్లాడాల్సి వస్తే తాము కూడా చాలా మాట్లాడగలమనిహితవుపలికారు. సర్వేపల్లి ప్రజలు ఒకపక్క చీదరించుకుంటున్నా అతని తీరులో మార్పు కనిపించడం లేదన్నారు. సోమిరెడ్డి ఫ్యాన్ కి ఎగిరి పోతాడని తాను తిని బలంగా ఉన్నానంటున్నారని కాకాణికి పట్టింది బలుపుకాద కొవ్వు అని గ్రహించాలన్నారు. జిల్లాలో యూరియా పుష్కలంగా అందుబాటులో ఉందని, పంటలు కోత కోసే సమయంలో యూరియా అవసరం రైతుకు ఏముందని, అంత మాత్రం జ్ఞానం కూడా కాకాణికి లేదా అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో ముఖాలు చూసి వాళ్ళ పార్టీ వారికే యూరియా పంపిణీ చేశారని ఆ పరిస్థితి ఇప్పుడు లేదన్నారు. ఎవరికి అవసరమైతే వారు నేరుగా తీసుకునే అవకాశంకూటమిప్రభుత్వంకల్పించిందన్నారు. గత ప్రభుత్వంలో పొదలకూరులో అధికారులు తెలుగుదేశం పార్టీ వారికి యూరియా బస్తాలు ఇచ్చారని వారిని సుదూర ప్రాంతాలకు బదిలీ చేసిన ప్రబుద్ధులు తమరన్న విషయం గ్రహించాలన్నారు. కాకాణి ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి అదే నిజమనేలా వ్యవహరిస్తున్నారని ఆయన మాటలు సర్వేపల్లి ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. కాకాణి జీవితంలో ఇక సర్వేపల్లి లో విజయం సాధించలేడని జోష్యం చెప్పారు ఈ సమావేశంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పల్లారపు కృష్ణ, పట్టణ టిడిపి అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ వెంపులూరు అరుణ, ఏఎంసి డైరెక్టర్ అక్కెమ్ సుధాకర్ రెడ్డి, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు కలిచేటి ప్రభాకర్ రెడ్డి, యత్తపు వెంకటరెడ్డి, బోగోలు భాస్కర్ రెడ్డి, షేక్ ఖాదర్ బాషా, కలిచేటి శ్రీనివాసులు రెడ్డి, పులిపాటి వెంకటరత్నం నాయుడు, పెంచల నాయుడు, అలుపూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

బిడ్డను దొంగ చాటుగా

తీసుకుని పోయేందుకే వచ్చాడు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు జెండా వీధికి చెందిన హర్షియా కు చెన్నైకి చెందిన రసూల్ బాషా తో నా వివాహం 2015 సంవత్స రంలో జరిగిందని చెప్పారు. శనివారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన భర్తకు తన తల్లి దండ్రులు సుమారు 7 లక్షల రూపాయల కట్నం 20 సవర్లు బంగారం ఇచ్చి పెళ్లి చేశారని చెప్పారు. అయినా అదనపు కట్నం కోసం ,తమ అత్తమామలతో కలిసి తన భర్త రసూల్ బాషా వేదించడంతో తాను పురిటి బిడ్డతో సహా నెల్లూరుకి వచ్చేయడం జరిగిందని తెలిపారు. తనను అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని నెల్లూరు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ,అప్పుడు వచ్చి నా భర్త అత్తమామలు నన్ను రాజీ చేసి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. తాను కేసు పెట్టానని కక్షా సాధింపుతో ఆ రోజు నుండి నన్ను ఒక రూమ్ లో బంధించి చిత్రహింసలు పెట్టడం మొదలుపెట్టారని అక్కడినుండి నా బిడ్డతో సహా నెల్లూరుకి వచ్చేసి కోర్టులో కేసు వేయడం జరిగిందని వివరించారు. శుక్రవారం నాడు మా రెండు కుటుంబాలు కోర్టుకి హాజరు కావడం తో ,నాకు తెలియకుండా నా బిడ్డను తీసుకొని వెళ్లే ప్రయత్నం చేశారని తెలిపారు. అంతే కాకుండా తన భర్త కోర్టులో కేసు ఉండగా మరొక పెళ్లి చేసుకున్నారని ఆరోపించారు. తనకు తన భర్త నుండి ఇంతవరకు విడాకులు కాలేదని కేవలం కోర్టులోకేసుజరుగుతుందన్నారు. ఈ విషయంపై పోలీస్ అధికారులు ఎంక్వయిరీ చేసి తనకు న్యాయం చేయాలని కోరారు. అంతేకాకుండా వాయిదాకు వచ్చిన తన భర్త కొంతమంది వ్యక్తులతో వచ్చి తన బిడ్డను తీసుకుని వెళుతుండగా అడ్డుపడిన తన అత్తమామలు నా భర్త నన్ను తోసి వేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అమీనా, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డుపడకుండా సహకరించండి

(మొదటి పేజీ తరువాయి) వెల్లడించారు. దీంతో ఐదు నెలల్లో 85 శాతం వరకు పనులు పూర్తయ్యాయన్నారు. మాలేపాటి సోదరులు ఐదు నెలల తర్వాత పనుల నాణ్యతపై అవినీతి ఆరోపణలు చేయడం అన్యాయం అని పేర్కొన్నారు. వారు కాలువ వద్ద భూముల ఆక్రమణ చేపట్టారని, 3 ఎకరాల శివాయి ఆక్రమణ చేపట్టారని సర్వే నివేది కను వెల్లడించారు. సుబ్బానాయుడు, రవీంద్ర నాయుడు కుటుంబాలు కమిషన్లతో లాభపడినట్లు రవికుమార్ ఆరోపించారు. బిఎంఆర్ ఫ్యాక్టరీ భూమి, ఇతర డీలింగ్స్ లో డబ్బులు తీసుకున్న విషయాలు గుర్తు లేవా? అని అన్నారు. దగదర్తి మండలంలో ఇప్పటికే రూ.150 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఎమ్మెల్యే పనితీరును దెబ్బతీయాలనే ఉద్దేశంతో మాలేపాటి సోదరులు బ్లాక్మెయిల్ రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. సొంత పట్టా భూములు అవసరం లేదని, కాలువ వద్ద ఆక్రమించిన శివాయి భూములు ఇస్తే సరిపోతుందని తెలిపారు. అంతేకాకుండా దగదర్తి – బుచ్చి రోడ్డుకు అవసరమైన పొలాన్ని రోడ్డుకు అందజేసి పోతున్న ప్రాణాలను కాపాడాలని కోరారు. ఇకపై అసభ్య పదజాలం వాడితే మాలేపాటి రవీంద్రపై తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి వింజం కొండప నాయుడు, జలదంకి శ్రీహరి నాయుడు, పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

నిజాయితీ రాజకీయానికి ఆయనే ప్రతిరూపం

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి మండల రాజకీయాల్లో స్వాతంత్ర సమరయోధుల కుటుంబానికి చెందిన తిప్పారెడ్డి యదునందన్ రెడ్డి ఐదవ వర్ధంతి శనివారం నాడు ఆయన అభిమానులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబీకులు స్వాతంత్ర సమరయోధులైన తిప్పారెడ్డి రామిరెడ్డి, ఎలమందారెడ్డి, అన్నపూర్ణమ్మల సేవలను గుర్తించుకొని నాటి రోజులు లేకపోవడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు. సరైన సౌకర్యాలు లేని రోజులలో జలదంకి చుట్టుపక్కల గ్రామాలలోని పేదలకు అన్ని రకాలుగా సేవలు అందించిన తిప్పారెడ్డి కుటుంబం కు చెందిన యదునందనరెడ్డి రాజకీయాలలో ఏనాడు ఆత్మ వంచన చేసుకున్న దాఖలాలు లేవు. ఆయన మరణంతో జలదంకి ప్రజలు నిజాయితీపరుడైన నేతను కోల్పోయా మని తీవ్ర ఆవేదనలో ఆయన వారసురాలుగా వచ్చిన ఇందిరమ్మను రాజకీయంగా ప్రోత్సహిస్తూ ఆ కుటుంబ త్యాగాలను మరింత ప్రోత్సహిస్తున్నారు. ఒక చిన్న పదవి కోసం ఎన్నో అబద్ధాలు, నాటకాలు ఆడే ఈ రోజుల్లో నాడు మాగుంట వారు పిలిచి సొసైటీ అధ్యక్ష పదవి ఇస్తానంటే... నిజాయితీ గా తనకు అంత ఆర్థిక స్తోమత లేదని.. బహిరంగంగా చెప్పిన ఘటన నేటికీ జలదంకి ప్రజలు ముందే కదలాడుతోంది.

కేరళ అర్బన్ కాంక్లేవ్

సమావేశంలో నెల్లూరు కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కేరళ అర్బన్ కాంక్లేవ్ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ శనివారం పాల్గొన్నారు. రాష్ట్ర తొలి సమగ్ర పట్టణ విధానాన్ని రూపొందించ డానికి నిర్వహించిన కేరళ అర్బన్ కాంక్లేవ్ 2025 కొచ్చి ప్రాంతంలోని గ్రాండ్ హయత్ కన్వెన్షన్ సెంటర్లో రెండు రోజులపాటు నిర్వహించారు."ఆకాంక్షించే నగరాలు, అభివృద్ధి చెందు సమాజాలు" అన్న థీమ్ తో నిర్వహించిన ఈ సమావేశంలో చివరి రోజు కేరళ రాష్ట్రం లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్,ఎక్సైజ్ అండ్పార్లమెంటరీ అఫైర్స్ మంత్రివర్యులు ఎం.బి రాజేష్ తో కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిసి వివిధ అంశాలపై చర్చించారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి

ఈ శనివారం ఆదాయం రూ. 9,35,692రూ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం. వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీలో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కలు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 9,35,692రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణాదికారి ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ5,950రూ, కుంకుమార్చన ద్వారా రూ19,400లు, తలనీలాల ద్వారా రూ40,500లు,వాహన పూజలద్వారా రూ.2,820లు , ప్రత్యేక దర్శనం ద్వారా రూ.3,55,400లు, స్థల పురాణం ద్వారా రూ.820 లు,రూము అద్దెలు ద్వారా రూ.32, 780లు, కవర్లు ద్వారా రూ.9,000లు, లడ్డూ ప్రసాదం ద్వారా రూ2,13,460 లు అన్న ప్రసాదము ద్వారా రూ 2,29,446రూపాయలు, ఇతర విరాళాలు.రూ,25,116లు, వివాహముల ద్వారా రూ 1,000లు,మొత్తం 9,35,692రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కందుకూరు : శనివారం ఉదయం తన కార్యాలయంలో 49. మందికి .28 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతుంది అనడానికి నిదర్శనం అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 620. మందికి పైచిలుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడమేనన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబో మన్నారు. చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్నారన్నారు నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వెనువెంటనే మంజూరు అయ్యేలా ప్రత్యేక కార్యాచరణతో పయని స్తున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు రూరల్ మండల అధ్యక్షులు బుస్సా రెడ్డి కృష్ణారెడ్డి పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణం

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 శ్రీ స్వామి వారికి అభిషేకం, .10.30. కి శ్రీ వార్లకు కళ్యాణో త్సవం, భక్తులు స్వామి వార్ల కళ్యాణ వైభోగాన్ని నేత్రానందంగా దర్శించుకున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు అన్న ప్రసాదం.సాయంత్రం గం. 5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర దీపాలం కరణ సేవ వైభవంగా నిర్వహించ డమైనది ఈ కార్యక్రమాలకు భక్తు లు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించినారు.భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికార పోరెడ్డి శ్రీనివాసు లరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

వైసీపీ ఇన్చార్జి సంస్కారవంతంగా మాట్లాడాలి:ఇంటూరు

విశాలాంధ్ర- కందుకూరు : వైసిపి కందుకూరు ఇంచార్జ్ బుర్ర మధుసూదన్ యాదవ్ అర్ధరహితంగా,లి సంస్కారహీనంగా మాట్లాడడం సబబు కాదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం ఆయన తన కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, అర్ధరహిత ఆరోపణలు చేయడం బుర్రాకు ఏమాత్రం తగదన్నారు. బట్ట కాల్చి నెత్తిన వేసే చర్యలు మానుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి హితవు పలికారు. కనిగిరిలో మీ నిర్వాకం గురించి చెప్పాలంటే,నాకు సంస్కారం అడ్డువస్తుందని ఆయన ముక్తసరిగా మాట్లాడారు. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక విమానాలలో ఆంధ్రప్రదేశ్ కు తరలించిన మంత్రి లోకేష్ చర్యలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలి ఖాట్మండులో జరుగుతున్న విపరీత పరిణామాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి తెలుగువారిని వెనువెంటనే ప్రత్యేక విమానాలలో స్వరాష్ట్రానికి రప్పించిన మంత్రి లోకేష్ అభినందనీ యుడన్నారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రుల కష్టసుఖాల్లో వెన్నంటి ఉండే పార్టీ అని ఎమ్మెల్యే ఇంటూరి తెలియజేశారు. జగన్ ఈ పనిని సైతం ఎగతాళి చేయడం సిగ్గుచేట న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలోని 1. 63 కోట్ల మందికి ఒక్కో కుటుంబానికి 25. లక్షల చొప్పున ఆరోగ్య భీమా తీసుకురావడం దేశ చరిత్రలోనే అద్వితీయ ఘట్టంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభివర్ణించారు. పేదల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకున్న అభిమానానికి ఇది నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రానికి అన్ని విధాల సహకరిస్తుందని ఆయన కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేశారువైకాపా రైతు పోరుబాట పేరిట రైతులను వంచించడం సమంజసం కాదన్నారు. నాడు జగన్‌లి వరి రైతులకు ఇవ్వాల్సిన 1600 కోట్లు ఎగనామం పెట్టారని ఆయన దుయ్యబట్టారు. యూరియా కొరత అనేది వైకాపా అబూత కల్పన న్నారు. నల్ల బర్లి పొగాకు రైతులను తమ ప్రభుత్వం సత్వరమే ఆదు కుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని, రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమంగా ముందుకెళ్తున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలను

దత్తత తీసుకోవడం అభినందనీయం

విశాలాంధ్ర-కావలి: ఈ రోజు కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ ద్వారా డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ - రాధ, డాక్టర్ బి సతీష్ -డాక్టర్ పి ఉషారాణి, డాక్టర్ కె ఆనంద్ కుమార్ - డాక్టర్ టి మాధవీలత, డాక్టర్ పార్థసారథి రాజు - డాక్టర్ ఉషారాణి, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ సుబ్బారెడ్డి - డాక్టర్ పి పద్మజ,ఎం నితిన్ కుమార్ - నిఖిల,పచ్చిపులుసు వేదవ్యాస్ లుదత్తత తీసుకున్న కుటుంబాలకు నెలకు సరిపడా నిత్య వసర వస్తువులు, బియ్యం మరియు వారి పిల్లల మీద ప్రతి నెలా పోస్టాఫీసు నందు 1000 రూ నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు, షేక్ ఖాధర్ బాషా,నేలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ సీనియర్ సభ్యులు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా పేద కుటుంబాలను దత్తత తీసుకుని వారి జీవనానికి కావాల్సిన నిత్యావసర వస్తువులు బియ్యాన్ని ప్రతి నెలా అందజేయడమే కాకుండా వారి పిల్లల భవిష్యత్తు అవసరాల కోసం ప్రతి నెలా పోస్టాఫీసు నందు 1000 రూ నగదు జమ చేస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు.పేద కుటుంబాలకు అండగా నిలిచి సేవలు అందించడం అభినందనీయంఅని అన్నారు. పిల్లలు ఎంతో చక్కగా చదువు కోవాలని తెలిపారు.సహాయం అందజేస్తున్న దాతలకు, తల్లి దండ్రులకు, సంస్థకు మంచిపేరు తీసుకొని రావాలన్నారు.

న్యాయవాదుల జాబితాలో

ప్రమాణం స్వీకారం చేసిన గిలక పాడు సర్పంచ్

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మం డలం గిలక పాడు గ్రామ సర్పంచ్ కేతా అమర్నాథ్ రెడ్డి నెల్లూరు జిల్లా కోర్టులో న్యాయవాది గా నమోదయి, న్యాయవాదుల జాబితాలో ప్రమాణ స్వీకారం చేశారు.

అన్నదాత మధు ప్రజా సేవా రత్న పురస్కారం

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణానికి చెందిన గ్రామీణ వైద్యులు అన్నదాత ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ వారి మధు వృద్ధాశ్రమం నిర్వాహకులు దామ మధుసూదన రావుకి శనివారం చిలకలూరిపేట లోని కెమిస్ట్ డ్రగ్గిస్ట్ మెడికల్ అసోసియేషన్‌లో అరుదైన గౌరవం దక్కింది. పల్నాడు జిల్లా చిలకలూరి పేటలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జయ జయ సాయిట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి చేతులమీదుగా ఉత్తమ జాతీయ ప్రజా సేవా రత్న అవార్డు ప్రదానం చేయటం జరిగింది.ఈ సందర్భంగా దామ మధుసూదన్ రావు మాట్లాడుతూ జాతీయ స్థాయి పురస్కారం లబించి నందుకు సంతోషంగా ఉందని,గతంలో ఎన్నో అవార్డులు వచ్చాయి కానీ ఈరోజు తీసుకున్న అవార్డుకి ఒక ప్రత్యేకత ఉన్నదని అన్నారు. మధు వృద్ధాశ్రమం స్థాపించిన తరువాత మొదటి పురస్కారం అని పేర్కొన్నారు.మధు వృద్ధాశ్రమం లోని వారికి,సమాజ సేవలో మరింత బాద్యతగా పనిచేసి ఎక్కువ మంది అభాగ్యులకు ఆశ్రయం కల్పిస్తానని తెలిపారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందజేసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-ఆత్మకూరు : మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆదే శాలతో ఆత్మకూరు గురు కుల పాఠశాలలో విష జ్వరాలతో బాధప డుతున్న పిల్లలను జిల్లా జాయింట్ కలెక్టర్, రెవెన్యూ, మున్సిపాలిటీ మరియు తెలుగు దేశం నాయకులు పరామర్శించారు. తెలుగు దేశం పార్టీ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ హాస్పటిల్ లో అడ్మిట్ అయిన విద్యార్థులను డాక్టర్ తో సంప్రదించామని, వాళ్ళకి వాతావరణం రిత్యా సీజనల్ జ్వరాలు మాత్రమేనని, ఆరోగ్యం బాగా ఉందని వారు అతి త్వరలో హాస్పటల్ నుండి డిశ్చార్జ్ అవుతారని అన్నారు.ఈ జ్వరాల విషయంలో ఎవరు భయపడ కూడదని, ధైర్యంగా విద్యార్థులు ఉండాలని ఈ జ్వరాలు వాతావరణం మార్పుల వలన వస్తాయని వారు అన్నారు. ఈ విషయం గురించి తెలుసుకున్న ఆనం కైవలా రెడ్డి తమ సొంత నిధులతో విద్యార్థులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకటరమణమ్మ , టీడీపీ టౌన్ అధ్యక్షులు తుమ్మల చంద్రా రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, తెలుగు యువత నాయకులు పొట్టి పోగు సాగర్, నెల్లూరు శివకోటా రెడ్డి, వెంకట్రావుపల్లి కౌన్సిలర్ శివారెడ్డి, మరియు గురుకుల ప్రిన్సిపల్, ఏరియా హాస్పిటల్ డాక్టర్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీసాయి ప్రజాసేవారత్న జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు పట్టణానికి చెందిన ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులుకు శనివారం చిలకలూరిపేటలోని మెడికల్ హాల్‌లో జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూస పాటి బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథుల సమక్షంలో వారి చేతుల మీదుగా శ్రీసాయి ప్రజాసేవారత్న జాతీయ ఉత్తమ సేవా పురస్కారాలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు కేశవ,శ్రీను మాట్లాడుతూ శ్రీ సాయి ప్రజాసేవారత్న అవార్డుకు మేము చేస్తున్న వివిధ రకాల భక్తి,సేవా కార్యక్రమాలను గుర్తించి మమ్మల్ని ఎంపిక చేసిన పూసపాటి బాలాజీ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణం నిరంతరం నిరుపేదలకు,మతిస్థిమితం లేనివారికి, నిరాశ్రయులకు ఆహారం పంపిణీ, నిత్యావసర సరుకుల పంపిణీ, వివిధ రకాల సేవలను గుర్తించి వచ్చింది అని తెలిపారు. ఈ సందర్భంగా వారి మిత్రులు బంధువులు కేశవకు, శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రత్యేక కోర్సులు పూర్తి చేసిన ఉపాధ్యాయుడు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయికి చెందిన గణిత ఉపాధ్యాయుడు చల్లా చంద్రశేఖర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం మిషన్ కర్మయోగి లో భాగంగా తీసుకువచ్చిన ఐ గాట్ కర్మయోగి (ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆన్లైన్ ట్రైనింగ్- GOT) కోర్సులు పూర్తి చేయడంలో అరుదైన ఘనత సాధించాడు. దేశవ్యాప్తంగా ప్రతి ఉద్యోగి వృత్తి నైపుణ్యాలను పెంపొందిం చుకునేం దుకు, విషయ పరిజ్ఞానాన్ని మెరుగుపరచుకొని సమర్థవంతంగా పనిచేయడానికి కేంద్ర ప్రభుత్వం ఐ గాట్ కర్మయోగి కోర్సులు తీసుకువచ్చింది. ఇందులో ప్రతి ఉద్యోగి కొన్ని కోర్సులు విధిగా పూర్తి చేయాలి. ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి శనివారం నాటికి 1000 కోర్సులు పూర్తి చేసినట్లు తెలిపారు . ఈ సందర్భంగా ఆయనను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదగా సీనియర్ అడ్వకేట్ మరియు యూనిట్ ఇంచార్జ్ పెగడ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం మరియు రామచంద్రాపురం గ్రామాలకు చెందిన అంబటి నాగిరెడ్డి మరియు పెగడ కొండమ్మ లకు ఒక లక్ష 30 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు పెగడ మోహన్ కుమార్ రామచంద్రాపురం గ్రామ నాయకులు సిరిగిరి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు

పారిశుద్ధ్యం పనుల్లో ఎంఎంసి డైరెక్టర్ కస్తూరి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజ ర్ పంచాయతీలోని రాపూరు అరుం ధతీయ వాడలో పేరుకు పోయిన చెత్తను పంచాయతీ వారి సహకా రంతో పంచాయతీ కార్మికులతో మినీ జెసిబి తో రాపూరు మండల జన సేన వీర మహిళా అధ్యక్షురాలు మరియు రాపూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కొండా పురం కస్తూరి తాను స్వయంగా దగ్గ రుండి పేరుకోని పోయిన చెత్తను తొలగించి బ్లీచింగ్ చల్లించి, డ్రైనేజ్ క్లీన్ పనులు చెయించడం జరిగింది. స్థానికులు పలువురు అభినందన లు తెలియజేసారు.

ఉద్యోగస్తులు ఉపాధ్యాయులను

కూటమి ప్రభుత్వం నిలువునా దగా చేస్తుంది: ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:గుంటూరు జిల్లా తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలోతూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాత్రికేయ సమావేశం నిర్వహించి మాట్లాడుతు గడిచిన 14 నెలల్లో కూటమి ప్రభుత్వ పాలనలో వ్యవస్థలన్ని ఏ విధంగా నిర్వీర్యం అయ్యాయో ప్రజలందరూ చూశారని అన్నారు. ప్రధానంగా ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు ప్రభుత్వం చేతిలో నిలువునా మోసపోయారని అన్నారు. ఉద్యోగస్తులకు సంబంధించి నాలుగు డీఏలు పెండింగ్లో ఉన్న సందర్భం రాష్ట్రంలో ఎన్నడూ జరగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే 4 డిఏలను పెండింగ్ పెట్టింది.గత వైసిపి ప్రభుత్వం లో పారిశుధ్య కార్మికులకు, ఆశా వర్కర్లకు , అంగన్వాడీలకు, వెలుగు ఆనిమేటర్లకు, హోంగార్డులకు జీతాలను గణనీయంగా పెంచిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. వీఆర్వో, వీఆర్ఏ లకు ప్రమోషన్లు పెండింగ్లో ఉంటే జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత అర్హత కలిగిన వీఆర్వోలను సీనియర్ అసిస్టెంట్స్‌గా, పదోన్నతులు కల్పించాలని తెలిపారు. అలాగే గత 15 సంవత్సరాలుగా ప్రమోషన్లు లేని వీఆర్ఏ లకు వీఆర్వోలుగా ప్రమోషన్లు కల్పించివారి గౌరవాన్ని పెంచారని తెలిపారు. అలాగే మహిళ ఉద్యోగులకు 5 అదనపు సాధారణ సెలవులు కూడా మంజూరు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది అని అన్నారు.ఉద్యోగస్తులకు పదోన్నతులు కల్పించే విషయంలో.. నిర్వహించే డిపార్ట్మెంట్ పరీక్షల్లో నెగిటివ్ మార్కులు తీసేయడం జరిగిందన్నారు. ఇక విద్యారంగానికి సంబంధించి నాడు నేడు ద్వారా పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది అన్నారు. పాఠశాలల్లో ఫ్లోరింగు, వాష్ రూమ్స్, ఆర్ ఓ వాటర్ సిస్టం, తరగతి గదుల్లో ఫ్యాన్లు లైట్లు, డిజిటల్ బోర్డ్స్,ఇఫ్ప్ ప్యానల్ బోర్డ్స్, అదనపు తరగతి గదులు, వసతులన్నింటినీ సమకూర్చి.. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా.. తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన వాటికి కనీసం మెయింటినెన్స్ కూడా చేయలేక పోయిందన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యోగస్తులకు ఉపాధ్యాయులకు, వైఎస్ఆర్ సీపీ అండగా ఉంటుందని తెలిపారు. ఉద్యోగులు ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వంతో వైఎస్ఆర్సిపి అసెంబ్లీలో పోరాటం సాగిస్తుందని తెలిపారు.

గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థత

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని గురుకుల పాఠశాల నందు 11 మంది పిల్లలకు జ్వరాలు,వాంతులతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న సీపీ గంగాధర్ వెంటనే గురుకుల పాఠశాలకు వెళ్లి పిల్లలను, చికిత్స నిమిత్తం హాస్పిటల్ తీసుకెళ్లారు . గురుకుల పాఠశాల పిల్లలకు జరిగిన విషయం గూర్చి జాయింట్ కలెక్టర్ హుటాహుటిన పాఠశాలకు వచ్చి వారి బాగోగులు అడిగి తెలుసుకొని రాబోవు రోజుల్లో పిల్లలకు ఇలాంటి ఇబ్బందులు ఎదురోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, మరియు గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి ప్రిన్సిపల్, టీచర్లు, ఏరియా ఆసుపత్రి డాక్టర్లు మరియు శానిటింగ్ ఇన్స్పెక్టర్లు కు పిల్లల విషయంలో తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. డంపింగ్ యార్డ్ వల్ల మీరు పడుతున్న ఇబ్బందులకు గాను ఇక్కడ తీసివేసి వీలైనంత ఊరికి దూరంలో ఏర్పాటు చేస్తామని, ఇప్పుడు జ్వరం వచ్చిన పిల్లలకే మాత్రమే కాకుండా మిగతా ఉన్నటువంటి 350 మంది పిల్లలు కూడా టెస్టులు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. గురుకుల పాఠశాలనందు జరిగిన ఇబ్బంది గూర్చి రెవిన్యూ సిబ్బంది, మున్సిపాలిటీ శానిటింగ్ సిబ్బంది మరియు ఏరియా హాస్పిటల్ డాక్టర్ తదితరులు ఉన్నారు.

నూతన కలెక్టర్‌ను కలిసిన ఎన్జిఓలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన హిమాన్షు శుక్లా ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఏపి ఎన్జీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మరియు జే ఏ సి చైర్మన్ మన్నేపల్లి పెంచలరావు కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్కాకుల పెంచలయ్య ఉపాధ్యక్షులు ఈదురు కరుణమ్మ, కృష్ణంరాజు సంయుక్త కార్యదర్శి కృష్ణ కుమార్, మహిళా సంఘం చైర్పర్సన్ చిన్నమ్మ,నెల్లూరు నగర అధ్యక్షులు చిలకా రామకృష్ణా రెడ్డి నగర ఉపాధ్యక్షులు లక్ష్మి,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగులో

ప్రత్యేక సీరియల్స్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ముందుండే జీ తెలుగు మరో సర్ప్రైజ్‌తో వచ్చేస్తోంది. ప్రేక్షకుల ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్ ఇక నుంచి ఆదివారం కూడా అందించేందుకు సిద్ధమైంది. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ సెప్టెంబర్ 7 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయి. నిండు నూరేళ్ల సావాసం, పడమటి సంధ్యారాగం, లక్ష్మీ నివాసం, మేఘసందేశం, జయం, చామంతి సీరియల్స్ ఇకనుంచి ఆదివారం కూడా తమ అభిమానులను అలరిస్తాయినిండు నూరేళ్ల సావాసం సాయంత్రం 6 గంటలకు, పడమటి సంధ్యారాగం 6:30 గంటలకు, లక్ష్మీ నివాసం రాత్రి 7 గంటలకు, మేఘసందేశం 7:30 గంటలకు, జయం 8 గంటలకు, చామంతి 8:30 గంటలకు ప్రసారం కానున్నాయి. ఈ నాన్ స్టాప్ సీరియల్ ఎంటర్టైన్మెంట్ ఈ వారం నుంచే ప్రారంభమవుతోంది. అశేష ప్రేక్షకాభిమానం పొందుతున్న ఈ ఆరు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ ప్రేక్షకులను అలరించనున్నాయి. మధ్యాహ్నం సీరియల్స్ మాత్రం యథాతథంగా సోమవారం నుంచి శనివారం వరకు వాటి వాటి సమయాల్లో ప్రసారమై ప్రేక్షకులను అలరిస్తాయి. ఈ ఆదివారం నుంచి వారం వారం నాన్స్టాప్ సీరియల్స్ ఆస్వాదించేందుకు మీరూ సిద్ధంకండి!